RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 178 | జులై 29 బుధవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 178 | July 29 Wednesday2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

2

## లీకేజీలకు కారకులైన వారిపై
# కఠిన చర్యలు తీసుకోవాలి



**హైదరాబాద్ జనసంఘర్షణ**
ప్రశ్నపత్రాల లీకేజీలకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో స్పష్టమైన విధానాన్ని తీసుకురావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కోచింగ్ సెంటర్లే పేపర్ లీకేజీలకు ప్రధాన కారణమవుతున్నాయని విమర్శించారు. పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించినప్పుడు సమస్యలు తక్కువగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను యూపీఎస్సీ తరహాలో ప్రక్షాళన చేసి అత్యంత పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపడుతున్నామని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్లోబరీనా వంటి సంస్థల అక్రమాలపై చర్యలు తీసుకోకపోవడం వల్లే ఆ సమస్య సీబీఎస్ఈ పరీక్షల వరకు పాకిందని ఆరోపించారు. విశ్వవిద్యాలయాలపై ఆధిపత్యం చలాయించే ధోరణిని వీడి, విద్యను రాష్ట్రాల పరిధిలోనే ఉంచేలా పార్లమెంట్‌లో విస్తృత చర్చ జరగాలని కోరారు. గత కేసీఆర్ ప్రభుత్వం విద్యాసంస్థలకు ఏకంగా రూ.8,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి పోయిందని, అది తమ ప్రభుత్వానికి తీవ్ర భారంగా మారిందని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. దొంగ లెక్కలతో నిధులు కొల్లగొట్టాలని చూసిన

➢ మిగతా 2వ పేజిలో..

## భూ వివాదాలు లేని తెలంగాణ
# నిర్మాణమే లక్ష్యం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**హైదరాబాద్ జనసంఘర్షణ**
భూ వివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. సచివాలయంలో రెవెన్యూ, సర్వే శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తొలి దశ కింద జిల్లాకు 70 గ్రామాల చొప్పున ఎంపిక చేసిన 2,240 గ్రామాల్లో సర్వే పనులు వేగవంతంగా సాగుతున్నాయని తెలిపారు. భూమి రైతులకు కేవలం ఆస్తి మాత్రమే కాదని, వారి కుటుంబ జీవనాధారమని పేర్కొన్న మంత్రి, దశాబ్దాలుగా ఉన్న వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శాస్త్రీయ పద్ధతిలో రీ-సర్వే నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సర్వే ప్రక్రియపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామంలోనూ ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉంటూ రైతులకు, భూ యజమానులకు స్పష్టత ఇవ్వాలని సూచించారు. సర్వే పూర్తయిన భూములకు శాశ్వత హద్దులు నిర్ణయించడంతో పాటు, ప్రతి

## పాత నేరచరిత్ర లేనివారిని
# వదిలేయండి

సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంలో జరిగిన ఆందోళనల్లో అరెస్టయిన విద్యార్థుల పట్ల సుప్రీంకోర్టు అత్యంత కీలకమైన ఉత్తర్వులు జారీ చేసింది. నిరసనల్లో పాల్గొన్న వారిలో 18 ఏళ్లలోపు ఉన్న మైనర్లను, ఎలాంటి పాత నేరచరిత్ర లేని విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్‌తో

➢ మిగతా 2వ పేజిలో..



# ఎన్డీఏ ఎంపీలతో ప్రధాని భేటీ

**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలపై ఎన్డీయే కూటమికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిశానిర్దేశం చేశారు. న్యూఢిల్లీలోని పార్లమెంట్ లైబ్రరీ భవనంలో మంగళవారం నిర్వహించిన 'మంగళ్ మిలన్' భేటీలో భాగస్వామ్య పక్షాల ఎంపీలతో ప్రధాని విస్తృతంగా చర్చించారు. సభలో ప్రవేశపెట్టే కీలక బిల్లులకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ, విపక్షాల ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని సూచించారు. ముఖ్యంగా పోటీ పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీకేజీలను అరికట్టేందుకు తెచ్చిన 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (సవరణ) బిల్లు-2026' ఆమోదంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. పదేళ్ల జైలు శిక్ష, భారీ జరిమానాలు మరియు ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు వంటి కఠిన నిబంధనలు ఉన్న ఈ బిల్లు



➢ మిగతా 2వ పేజిలో..

## లీక్‌లను అరికట్టేందుకే
# 'యాంటీ పేపర్ లీక్ బిల్లు'

**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
భవిష్యత్తులో దేశవ్యాప్తంగా పరీక్షల పేపర్ లీకేజీలను అరికట్టడమే లక్ష్యంగా 'యాంటీ పేపర్ లీక్ బిల్లు'ను పార్లమెంట్‌లో తీసుకువచ్చినట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. లోక్‌సభలో 2024 నాటి ప్రవేశ పరీక్షల చట్ట సవరణ బిల్లుపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు మోదీ ప్రభుత్వం అత్యంత చిత్తశుద్ధితో ఈ మైలురాయి లాంటి చట్టాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో ఎన్నోసార్లు ఆర్ఆర్బీ, ఎయిమ్స్ వంటి కీలక పరీక్షల పేపర్లు లీక్ అయినప్పటికీ, నాటి

➢ మిగతా 2వ పేజిలో..

# స్వల్పంగా తగ్గిన బంగారం

**బొంబాయి జనసంఘర్షణ**
అంతర్జాతీయ మరియు భౌగోళిక రాజకీయ పరిణామాల ప్రభావంతో బులియన్ మార్కెట్‌లో పసిడి, వెండి ధరలు తగ్గుముఖం పట్టాయి. మంగళవారం నాటి వ్యాపారంలో బంగారం ధర గణనీయమైన తగ్గుదలను నమోదు చేసింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ సమాచారం



➢ మిగతా 2వ పేజిలో..

## లీకేజీలకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**మొదటిపేజీ తరువాయి..** సంస్థలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ జరుగుతోందని, అర్హత ఉన్న విద్యాసంస్థలకు బకాయిలను విడతలవారీగా చెల్లిస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్య లేకుండా ఏటికేడాది నిధులను ముందస్తుగా విద్యాసంస్థల ఖాతాల్లో జమ చేసేలా రూ. 2,200 కోట్ల నుంచి రూ. 2,400 కోట్ల బడ్జెట్‌తో ప్రతిపాదనలు రూపొందించినట్లు వెల్లడించారు. ఏపీలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం అక్కడ 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేసిన తర్వాత తెలంగాణలో బిజెపి నేతలు మాట్లాడాలని హితవు పలికారు. ఇదే సమయంలో ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ పనులపై కేంద్ర మంత్రితో చర్చించానని, తెలంగాణలో పర్యటించాలని ఆయనను ఆహ్వానించినట్లు సీఎం తెలిపారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం

**మొదటిపేజీ తరువాయి..** ప్రకారం, హైదరాబాద్ మరియు విజయవాడ నగరాల్లో 24 క్యారెట్ల 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ. 1,690 తగ్గి రూ. 1,44,170 వద్దకు చేరింది. అదేవిధంగా, ఆభరణాల తయారీకి ఉపయోగించే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర కూడా రూ. 1,550 మేర తగ్గి రూ. 1,32,150 వద్ద నమోదైంది. పసిడి బాటలోనే వెండి ధరలు కూడా భారీగా పతనమయ్యాయి. కేజీ వెండిపై ఒకే రోజు రూ. 5,000 మేర తగ్గింపు నమోదైంది. దీంతో హైదరాబాద్, విజయవాడ మార్కెట్లలో ప్రస్తుతం కేజీ వెండి ధర రూ. 2,35,000 స్థాయికి దిగివచ్చింది. మార్కెట్లలో చోటుచేసుకుంటున్న మార్పుల వల్లే దేశీయంగానూ ఈ లోహాల ధరల్లో స్వల్ప ఊరట లభించిందని విశ్లేషకులు చెబుతున్నారు.

## ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**హైదరాబాద్**

ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్, బీసీ సంక్షేమం మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి వినతిపత్రాలను స్వీకరించిన మంత్రి, కొన్ని కీలక సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా భూ వివాదాలు, ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ గృహాలు, రెవెన్యూ, మున్సిపల్ మరియు సంక్షేమ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులపై ప్రత్యేకంగా దృష్టి సారించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా న్యాయం చేయాలని అధికారులకు సూచించారు.

విదేశాల్లో ఉద్యోగ, ఉపాధి రీత్యా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న 'ప్రవాసి ప్రజావాణి' వినతులను కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. విదేశాల్లోని తెలంగాణ వాసులకు తగిన సహాయం అందించేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ప్రజావాణి నోడల్ అధికారి విద్యాసాగర్‌లతో సమావేశమై అర్జీల స్వీకరణ, సమగ్ర విచారణ మరియు పరిష్కార ప్రక్రియ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణికి అందుతున్న ప్రతి దరఖాస్తును బాధ్యతాయుతంగా పరిగణించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పునరుద్ఘాటించారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్యంపై పొంగులేటి ఆరా

**కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన మంత్రి**

**హైదరాబాద్** మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్యంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరా తీసారు. సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెద్దిని పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంత్రి అనంతరం వైద్యులతో మాట్లాడి అందిస్తున్న చికిత్స, ఆరోగ్య పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను కలిసి వారికి ధైర్యం చెప్పారు. అత్యుత్తమ వైద్య సేవలు అందుతున్నాయని, ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

### భూ వివాదాలు లేని తెలంగాణ

## నిర్మాణమే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..** సర్వే నంబరుకు ప్రత్యేక 'భూదార్' నంబర్ కేటాయించి 'భూ భారతి' పోర్టల్‌లో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. దీనివల్ల రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు అత్యంత పారదర్శకంగా, వేగవంతంగా పూర్తవుతాయని చెప్పారు. నక్షా లేని 373 గ్రామాల్లో కూడా పనులు చురుగ్గా జరుగుతున్నాయని, పట్టాదారులకు ముందస్తు నోటీసులు అందిస్తూ, ప్రభుత్వ భూములు, గ్రామకంఠం హద్దులు ఖరారు చేశాకే సర్వే పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్లు వారానికోసారి దీనిపై సమీక్షలు నిర్వహిస్తూ, నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా చొరవ చూపాలని మంత్రి పిలుపునిచ్చారు.

## లీక్‌లను అరికట్టేందుకే 'యాంటీ పేపర్ లీక్ బిల్లు'

**మొదటిపేజీ తరువాయి..** ప్రభుత్వాలు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. విద్యా వ్యవస్థలో సంస్కరణలను వ్యతిరేకించిన గత పాలకులు లీకేజీలు వ్యవస్థాగత నేరాలుగా మారడానికి కారణమయ్యారని ఆరోపించారు. ఇటీవల నీట్ పరీక్షా పత్రం లీకేజీ ఘటన తీవ్ర దుమారం రేపడం, కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు మిన్నంటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వం ఈ కఠిన చట్టాన్ని తెరపైకి తెచ్చింది. లీకేజీ ముఠాలపై ఉక్కుపాదం మోపేలా శిక్షలను పదేళ్లకు పెంచడంతో పాటు, జరిమానాను రూపాయి కోటి నుంచి రూ. 10 కోట్లకు పెంచినట్లు మంత్రి వివరించారు. కేసుల విచారణ వేగవంతంగా ముగిసేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. యువత, విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటంలో ఈ నూతన చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## తెలంగాణను దోచుకున్న ఇద్దరూ ఢిల్లీలో మకాం

**రేవంత్, కెటిఆర్‌లపై నిజామాబాద్ ఎంపి అర్వింద్ సెటైర్లు**

**న్యూఢిల్లీ :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ పర్యటనపై నిజామాబాద్ బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణను దోచుకున్న ఇద్దరూ ఈరోజు ఢిల్లీలో ఉన్నారంటూ వ్యాఖ్యానించారు. కేటీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేయడంలో విజయవంతమయ్యారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడంలో విఫలమవడం వల్ల, తెలంగాణలో ప్రతి సంవత్సరం దాదాపు 20 లక్షల మంది విద్యార్థులు తమ విద్యా భవిష్యత్తుపై అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెరుగుతున్న ఆర్థిక భారం కారణంగా వందలాది కళాశాలలు కూడా మూసివేతకి సిద్ధంగా ఉన్నాయని ఎంపీ అన్నారు. కాంగ్రెస్‌కు ముందు, బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. అవినీతిలో కూరుకుపోయిన కాళేశ్వరం, మిషన్ భగీరథ వంటి రుణభార ప్రాజెక్టులలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని కుమ్మరించిందని వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా కే-కుటుంబం అపారమైన సంపదను కూడబెట్టిందని ఆరోపించారు. ఇప్పుడు జెన్ జెడ్‌కు మద్దతుగా రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరూ మొసలి కన్నీళ్లు కార్చుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో అత్యధిక నిరుద్యోగ రేటు ఉన్న రెండు రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని ఎంపీ అన్నారు. దాదాపు 13 ఏళ్లుగా ఉద్యోగాల క్యాలెండర్‌ను నిలిపివేసినందుకు రేవంత్ రెడ్డి, కేటీఆర్‌కు అవార్డులు ఇవ్వాలంటూ సెటైర్ విసిరారు. తెలంగాణకు ఇప్పుడు ఆర్థిక క్రమశిక్షణ, స్వచ్ఛమైన పాలన ఉన్న ప్రభుత్వం కావాలన్నారు. అందుకే తెలంగాణ.. బీజేపీకి సిద్ధంగా ఉందని గట్టిగా నమ్ముతున్నట్లు ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు.

## ఎన్డీఏ ఎంపీలతో ప్రధాని భేటీ

**మొదటిపేజీ తరువాయి..** ప్రాధాన్యతను ఎంపీలకు వివరించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, ఆర్థిక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ దేశం కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ద్వారా ఎగుమతులు, పెట్టుబడులు పెరిగి ఉపాధి అవకాశాలు ఎలా విస్తరించాయో వివరించగా, మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ మత్స్యకారుల ఆదాయ పెంపునకు చేపడుతున్న చర్యలను వెల్లడించారు. ఢిల్లీ విద్యార్థుల నిరసన అంశంపై సభను అడ్డుకుంటున్న ప్రతిపక్షాల వ్యూహాలను ఎండగట్టాలని ఎన్డీయే నిర్ణయించింది. కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, కిరణ్ రిజిజుతో పాటు ఎన్డీయే ఎంపీలందరూ ఈ కీలక భేటీలో పాల్గొన్నారు.

## పాత నేరచరిత్ర లేనివారిని వదిలేయండి

**మొదటిపేజీ తరువాయి..** పాటు వివిధ రాష్ట్రాల్లో జరిగిన నిరసనల్లో నమోదైన ఎఫ్ఐఆర్‌లకు సంబంధించి విద్యార్థులపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని అత్యున్నత న్యాయస్థానం తన తాత్కాలిక ఆదేశాల్లో స్పష్టం చేసింది. న్యాయం కోసం శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్న విద్యార్థులపై పోలీసులు బలాన్ని ప్రయోగించడం, లాఠీఛార్జ్ చేయడం పట్ల ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు తెలపడం పౌరుల ప్రాథమిక హక్కు అని గుర్తు చేస్తూ, నిర్దోషులపై దౌర్జన్యాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించింది. ఈ ఘటనలపై స్వతంత్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానిస్తూనే, దేశవ్యాప్తంగా అల్లర్లను అదుపు చేసేందుకు, శాంతిభద్రతల నిర్వహణకు అన్ని ప్రాంతాల్లో ఒకే విధమైన నిర్దిష్ట ప్రొటోకాల్ ఉండాలని అత్యున్నత కోర్టు సూచించింది.

## ముడుమాల్ నిలువురాళ్ల పార్కు అభివృద్ధి

**శంకుస్థాపన చేసిన మంత్రి వాకిటి శ్రీహరి**

**నారాయణపేట :**

చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని స్పష్టం చేశారు రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని ముడుమాల్ గ్రామంలో ఉన్న చారిత్రక నిలువురాళ్ల పార్కు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంతో పాటు పర్యాటక కేంద్రాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నిలువురాళ్ల పార్కును మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే ముడుమాల్ నిలువురాళ్ల పార్కుకు మరింత గుర్తింపు లభించడంతో పాటు పర్యాటకుల సంఖ్య పెరిగి స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని మంత్రి పేర్కొన్నారు . ఈ సందర్భంగా దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేద కుమార్ మాట్లాడుతూ... ముడుమల్ నిలువు రాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణం అని,యూనెస్కో శాశ్వత గుర్తింపు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నిలువురాళ్ల ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది వరకు ఇక్కడ ఉన్న కలెక్టర్లు నిలువు రాళ్ళ పరిరక్షణ కోసం అవసరమైన చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. యునెస్కో శాశ్వత గుర్తింపు కొరకు కొన్ని సూచనలు ఇచ్చారని వాటిని పాటించి గుర్తింపు పొందేలా కృషి చేయాలన్నారు. ఇదివరకే మంత్రి వాకిటి శ్రీహరి గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ఇందుకు తగిన వసతులు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని 400 పాఠశాలల హెడ్మాస్టర్లకు శిక్షణ ఇచ్చి దాదాపు 60 వేల మంది విద్యార్థులు మూడుమాల్ నిలువు రాళ్ళను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే 20 మంది టూరిస్ట్ గైడ్లను ఏర్పాటు చేసి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఇందుకు తగిన మ్యాప్ తయారు చేయాలన్నారు. ప్రజలు భాగస్వాములై ఇక్కడి విశిష్టతను ప్రపంచానికి తెలియజేసేలా అవగాహన కల్పించుకోవాలన్నారు. శాస్త్ర విజ్ఞానం రాకముందే 3 వేల సంవత్సరాల క్రితం నిలువురాళ్ల రూపంలో నక్షత్ర మండలాన్ని ఆనాడే రూపొందించారని తెలిపారు. మనకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో విశిష్టతను చాటేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

# ఆటో డ్రైవర్స్ సమస్యలు తీర్చాలి

**❑ ఏఐటీయూసీ డిమాండ్**



28-7-2026 జన సంఘర్షణ
రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్స్, ప్రైవేట్ మోటార్ వర్కర్స్ సమస్యలను తీర్చాలంటూ రాష్ట్ర ఏఐటియుసి ఆటో డ ప్రైవేట్ వర్కర్స్ యూనియన్ ఇచ్చిన ఆర్టిఏ, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కార్యాలయాల ముందు ధర్నాలు - ఆందోళనల పిలుపులో భాగంగా ఈరోజు మంగళవారం అశ్వరావుపేట కేంద్రంలోని ఆర్టిఏ ఆఫీస్ వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, ప్రైవేట్ మోటార్ వర్కర్స్ సమస్యలు తీర్చాలంటూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఆటో డ్రైవర్లకు ఇస్తున్న 12000/- ను తక్షణమే విడుదల చేయాలని, ఆర్టిఏ ఆఫీసులో ఆటోలకు రేడియం స్టిక్కరింగ్ మినహాయించాలని, ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ను తక్షణమే ఏర్పాటు చేయాలని, ఓలా ఉబర్ రాపిడో స్థానంలో ప్రభుత్వమే ఒక యాప్ ను తీసుకురావాలని, తెలంగాణ రాష్ట్రంలో ఆటోలకు ఈ చలాన్ ను మినహాయించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆటో డ్రైవింగ్ లైసెన్స్ సారథి వాహన పోర్టల్ లో ఆటో లైసెన్స్ ను కొనసాగించాలి, పెరిగిన ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలు వెంటనే పెంచాలి అంటూ వివిధ డిమాండ్లతో కూడిన మెమోరాండంను సమర్పించడం జరిగింది. అధికారులు ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో డ్రైవర్, ప్రైవేట్ డ్రైవర్ల సమస్యలను తీర్చాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు షేక్ అబ్బాస్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు గన్నిన రామకృష్ణ,ఏఐటియుసి జిల్లా సమితి సభ్యులు పటాన్ జలాల్, ఏఐటియుసి మండల నాయకులు దోమల అనిల్, ముత్తు, బస్టాండ్ ఆటో సెంటర్ యూనియన్ వెంకటేశ్వరరావు, ప్రవీణ్, వెంకన్న, మురార్జీ, రింగ్ రోడ్ సెంటర్ ఆటో యూనియన్ రామకృష్ణ, రాంబాబు, హరి, మల్లేశ్వరరావు, ఏఐటియుసి మండల నాయకులు పాల్గొన్నారు.

# అక్షరాలకు ఆణిముత్యం - సినారెకు శతకోటి వందనాలు



అక్షరాల ఆకాశంలో అరుదైన ధ్రువతారవై వెలిగినవారు,
అక్షరాలకు ఆత్మనిచ్చి అమృతధారలు పారించినవారు.
పదానికి పరిమళం, భావానికి పరవశం అందించిన
సాహిత్య సూర్యుడు డాక్టర్ సి. నారాయణరెడ్డి.
కవిత్వం మీ కలం తాకితే కోయిల గానమై పలికింది,
గేయం మీ హృదయం చేరితే గంగలా ప్రవహించింది.
తెలుగు తల్లి ముంగిట జ్ఞానదీపం వెలిగించి,
ప్రపంచ వేదికపై తెలుగు వైభవం చాటిన మహోన్నతుడు మీరు.
జ్ఞానపీఠ శిఖరాన్ని అధిరోహించిన మీ ప్రతిభ,
తరతరాలకు మార్గదర్శకమైన మహోన్నత సాహిత్య సంపద.
పద్యానికీ, గేయానికీ, పరిశోధనకీ, బోధనకీ
ఒకే చిరునామాగా నిలిచిన చిరస్మరణీయ మహర్షి.
మీ పదాలు నిత్యనూతన వసంతాలై విరబూస్తుంటే,
మీ భావాలు మానవతా పరిమళాలై వెదజల్లుతుంటాయి.
తెలుగు భాష ఉన్నంతకాలం మీ కీర్తి చిరంజీవి,
తెలుగు హృదయం కొట్టుకునేంతవరకు మీ జ్ఞాపకం అజరామరం.
సాహిత్య మహర్షి, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత
డాక్టర్ సి. నారాయణరెడ్డి గారి జయంతి సందర్భంగా
వారికి శతకోటి ప్రణామాలు... ఘన నివాళులు...!

**కలం: బత్తుల వెంకటేశ్వర్లు, చర్ల.**

# రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**❑ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్**






సింగరేణి ప్రతినిధి: (జన సంఘర్షణ)
కారేపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె గణేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు. రాష్ట్రంలో 27వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు కుదించాలనే ఆలోచనను మానుకోవాలి. విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందించాలి. మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి, అక్షయ పాత్ర, ఇస్కాన్, మన్నా సంస్థలకు కాకుండా మహిళా సంఘాలకు అప్పగించాలి. ప్రైవేట్, కార్పోరేట్ విద్యావ్యాపారాన్ని అరికట్టి, ఫీజు నియంత్రణ చట్టం చేయాలి. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డీఈవో మరియు లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలి. పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేసి జి.ఓ నెం: 7,8,9 లను రద్దు చేయాలి. ఇంటర్ కళాశాలలకు మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే ప్రారంభించి, నిధులు కేటాయించాలి. అద్దె భవనాలలో నడుస్తున్న పాఠశాలలు, హాస్టల్స్, గురుకులాలకు సొంత భవనాలునిర్మించాలి. ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేసి అధునాతన భవనాలను నిర్మించాలి. విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించి, బడి బస్సులు నడపాలి. ఉచిత బస్పస్లు ఇవ్వాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచి, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి. ప్రతి పాఠశాలకు కరెంట్, ఇంటర్నెట్, త్రాగునీరు, వంటషెడ్లు, మరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పించాలి. విద్యాసంస్థలలో ర్యాగింగ్ నిరోధక, డ్రగ్స్ నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలి. ఐసీసీ కమిటీలు నియమించాలి. విద్యాహక్కు చట్టం అమలు చేసి, పేద విద్యార్థులకు 25% ఉచిత ప్రవేశాలు కల్పించాలి. రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి. కాంగ్రెస్ విద్యారంగానికి ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేసి, 5 లక్షల విద్యా భరోసా కార్డులు, ఉచిత లాప్ ట్యాప్స అందించాలి. ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా తెరిచిన పుస్తకాలు యూనిఫామ్, నోట్బుక్ విక్రయ కేంద్రాలను మూసివేయాలి. ఎన్ ఈ పి 2020 తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మాణం చేయాలి. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రీహరి. రిషి. విజయ్. చరణ్.లోకేష్. కీర్తన.సోనీ. హర్షిని తదితరులు పాల్గొన్నారు.

# ప్రవహించే నది నా మది



ప్రవహించే నది చెబుతుంది
"నిలిచిపోవడం కాదు... ముందుకు సాగడమే జీవితం" అని.
కొండల గుండెల్ని చీల్చుకుంటూ,
లోయల ఒడిని తడుపుకుంటూ,
ప్రతి మలుపులో కొత్త కథను రాస్తుంది.
దాహంతో అలమటించే నేలకు
జీవజలమై చేరుతుంది;
పచ్చని పంటల పెదవులపై
నవ్వుల పువ్వులు పూయిస్తుంది.
తన కోసం ఏమీ దాచుకోదు,
తనలోని ప్రతి చుక్కనూ
లోకానికి ప్రేమగా పంచుతుంది;
అందుకే నది
త్యాగానికి చిరునామా, సేవకు సజీవ సాక్ష్యం.
మనిషీ...ఆ నదిలా ప్రవహించు,
మనసులో మలినాలను కడిగేయి;
ప్రేమను పంచుతూ,
ఆశలను మోస్తూ,
గమ్యాన్ని చేరే వరకు
జీవితాన్ని సార్థకం చేసుకో.

**కలం :బత్తుల వెంకటేశ్వర్లు, చర్ల.**

# సదాశివనగర్ మండల్ అన్ని గ్రామాలలో 100 శాతం ఎస్ఐఆర్

**❑ బిఎల్ఓ, బిఎల్ఏ లకు కృతజ్ఞతలు తెలిపిన మైపాల్ రెడ్డి**



కామారెడ్డి జిల్లా: సదాశినగర్ మండలం/జూలై 28/(జన సంఘర్షణ)
సదాశివ నగర్ అన్ని గ్రామాలలో 39 బూతులకు గాను 39 బూతులు విజయవంతంగా 100% ఎస్ఐఆర్ విజయవంతం అయిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల మైపాల్ రెడ్డి తెలిపారు. ఎస్ఐఆర్ సహకరించిన అన్ని గ్రామాల బిఎల్ఓ లకు బిఎల్ఏ లకు అధికారులకు సమయపాలన పాటిస్తూ సహకరించిన అన్ని గ్రామాల ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# భాగ్యనగర్ తండా సబ్‌స్టేషన్ వివాదంపై భగ్గుమన్న ఐదు గ్రామాల ప్రజలు

**❑ సర్పంచ్ బానోత్ హీరాలాల్ పిలుపుతో భారీగా తరలివచ్చిన గ్రామస్తులు**
**❑ శాశ్వత పరిష్కారం లేకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక**



సింగరేణి ప్రతినిధి: (జన సంఘర్షణ)
సింగరేణి మండలం పరిధిలోని భాగ్యనగర్ తండా 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ వివాదం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమి ఇచ్చిన స్థలదాతకు ఇప్పటికీ న్యాయం జరగకపోవడంతో తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోతోందని ఆరోపిస్తూ భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ పిలుపు మేరకు ఐదు గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చి ఆందోళన చేపట్టారు. ఆందోళన సందర్భంగా గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి తమ నిరసన వ్యక్తం చేశారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడి సమస్యను శాంతియుతంగా పరిష్కరించే ప్రయత్నం చేశారు. భాగ్యనగర్ తండా, పోలంపల్లి, ఉసిరికాయలపల్లి, గుట్టకింద గుంపు, అప్పాయిగూడెం గ్రామాలకు ఈ సబ్‌స్టేషన్ ద్వారా విద్యుత్ సరఫరా జరుగుతోంది. అయితే భూమి వివాదం కారణంగా తరచూ విద్యుత్ నిలిచిపోవడంతో రైతులు పంటలకు నీరు అందించలేక తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారు. తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో మహిళలు ఇబ్బందులు పడుతుండగా, విద్యార్థుల చదువులు, చిన్న వ్యాపారుల ఉపాధి కూడా దెబ్బతింటోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

**స్థలదాతకు న్యాయం చేయాలి - గ్రామస్తుల డిమాండ్**

సబ్‌స్టేషన్ నిర్మాణం సమయంలో ఇచ్చిన హామీలను విద్యుత్, రెవెన్యూ శాఖలు నేటికీ అమలు చేయలేదని గ్రామస్తులు ఆరోపించారు. స్థలదాతకు అర్హత ప్రకారం న్యాయం చేయడంతో పాటు భవిష్యత్తులో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు. సర్పంచ్ బానోత్ హీరాలాల్ మాట్లాడుతూ, అధికారులు వెంటనే స్పందించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించకపోతే ఐదు గ్రామాల ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ప్రజలకు నిత్యావసరమైన విద్యుత్ సరఫరాను వివాదాల పేరుతో నిలిపివేయడం అన్యాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గూగులోతు వరలక్ష్మి రాజు, బోడ సెత్రం, మండల యూత్ లీడర్ గుగులోత్ హర్ష నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నీనో ప్రభావం-వర్షాభావ పరిస్థితులపై గ్రామసభ

**❑ సీజనల్ వ్యాధులు, విద్యుత్ భద్రతపై ప్రజలకు అవగాహన**
**❑ వార్డు సభ్యులు, ఉపసర్పంచ్ గైర్హాజరు.. గ్రామస్థుల్లో చర్చనీయాంశం**




సింగరేణి ప్రతినిధి: (జన సంఘర్షణ)
సింగరేణి మండల కేంద్రంలోని భజ్యతండా గ్రామపంచాయతీలో తెలంగాణ జలసిరి కార్యక్రమం ఆధ్వర్యంలో ఎల్ నీనో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, సీజనల్ వ్యాధుల నివారణపై మంగళవారం సర్పంచ్ హనుమంతరావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ అంజలి మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగీ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కూలర్లలో నీటిని నిల్వ ఉంచకుండా తరచూ శుభ్రం చేయాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతతో పాటు మురుగు నీటి పారుదల సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యుత్ ఇన్స్పెక్టర్ ఎల్.ఐ.జే.టి. సూర్యప్రకాశ్ రావు మాట్లాడుతూ విద్యుత్ భద్రతపై కీలక సూచనలు చేశారు. స్టే వైర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ముట్టుకోవద్దని, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో జీ-వైర్లు, విద్యుత్ తీగలపై బట్టలు ఆరబెట్టడం ప్రమాదకరమని, అలాంటి చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. గ్రామ అభివృద్ధి, ప్రజారోగ్యం, పరిశుభ్రత, విద్యుత్ భద్రత వంటి అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించడమే ఈ గ్రామసభ ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ధరావత్ జ్యోతి,వార్డు సభ్యులు అజ్మీరా రాజేష్, అజ్మీరా కవిత,ఆశ వర్క్ ర్ నాగమ్మ గ్రామస్థులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అయితే గ్రామసభకు ఉపసర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు హాజరు కాకపోవడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. గ్రామ అభివృద్ధికి సంబంధించిన కీలక సమావేశానికి ప్రజాప్రతినిధులు గైర్హాజరు కావడంపై పలువురు గ్రామస్థులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

జన సంఘర్షణ
బుధవారం
29 జులై 2026

# బ్యాంకుల 'హోల్డ్' విధానంతో రైతులు, పేదలు తీవ్ర ఇబ్బందులు

- **హోల్డ్‌లో ఉన్న ఖాతాలను వెంటనే రీ-ఓపెన్ చేయాలి**
- **సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ వైరా ఇన్‌చార్జి భూక్య శివ నాయక్**

సింగరేణి ప్రతినిధి: (జన సంఘర్షణ)
కారేపల్లి మండల కేంద్రంలోని వివిధ బ్యాంకులు పాత రుణ బకాయిల పేరుతో ఖాతాదారుల బ్యాంకు ఖాతాలను 'హోల్డ్'లో ఉంచడం వల్ల రైతులు, వికలాంగులు, వితంతువులు, పింఛన్‌దారులు, వంద రోజుల ఉపాధి హామీ కూలీలు, డ్వాక్రా సంఘాల సభ్యులు, సీఎం సహాయ నిధి లబ్ధిదారులు, ఇందిరమ్మ గృహ పథకం లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ (అశోక్ అన్న వర్గం) వైరా ఇన్‌చార్జి భూక్య శివ నాయక్ ఆరోపించారు. మంగళవారం కారేపల్లి మండల కేంద్రంలో ఉమ్మడి మాదారం గ్రామపంచాయతీ రైతులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం రైతు భరోసా, పింఛన్లు, ఉపాధి హామీ కూలీల వేతనాలు, సీఎం సహాయ నిధి, గృహ నిర్మాణ పథకాల కింద జమ చేస్తున్న నిధులు ఖాతాలపై హోల్డ్ కారణంగా లబ్ధిదారులకు అందడం లేదని అన్నారు. దీంతో ప్రజలు బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొందరు దళారులు "మీ పాత బకాయిలు చెల్లించి ఖాతాను విడుదల చేస్తాం" అంటూ లక్ష రూపాయలకు ఐదు వేల రూపాయల వరకు కమిషన్ వసూలు చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై బ్యాంకుల ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని ఖాతాలపై విధించిన హోల్డ్‌ను తొలగించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, తహసీల్దార్ స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. రైతు భరోసా వంటి ప్రభుత్వ పథకాల నిధులు రైతులకు సకాలంలో అందకపోవడంతో వారు అధిక వడ్డీకి అప్పులు చేసి వ్యవసాయం సాగించాల్సిన దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. తక్షణమే హోల్డ్‌లో ఉన్న అన్ని



ఖాతాలను రీ-ఓపెన్ చేయాలని, లేకపోతే రైతులు, ప్రజలతో కలిసి బ్యాంకుల ముట్టడి చేపట్టి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని భూక్య శివ నాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ పథకం కూలీలు, డ్వాక్రా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సార్‌లో 99.61 శాతం నమోదుకు బీఎల్‌ఏల కృషే కారణం

- **బీఆర్ఎస్ పార్టీ బీఎల్‌ఏలు, ప్రతి కార్యకర్తకుఅభినందనలు.**
- **మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 28 (జన సంఘర్షణ)
మెదక్ నియోజకవర్గంలో సార్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో 99.61 శాతం నమోదు సాధించడం వెనుక బీఆర్ఎస్ పార్టీ బీఎల్‌ఏల సమిష్టి కృషి, అంకితభావమే ప్రధాన కారణమని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. పార్టీ తరఫున బీఎల్‌ఏలుగా బాధ్యతలు నిర్వహించి ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటరును కలిసి నమోదు ప్రక్రియను విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశాలు,అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించిన బీఎల్‌ఏల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి ఓటరు నమోదు,వివరాల ధృవీకరణ, అవసరమైన సవరణలపై అవగాహన కల్పిస్తూ నిరంతరం శ్రమించడం వల్లే ఈ ఫలితం సాధ్యమైందన్నారు.పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ గారి ఆదేశాల మేరకు బీఎల్‌ఏలు పూర్తి బాధ్యతతో పనిచేశారని కొనియాడారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంలో విశేష సహకారం అందించారని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలవడం, అవసరమైన పత్రాలపై అవగాహన కల్పించడం, సమస్యలను వెంటనే పరిష్కరించేలా కృషి చేయడం వల్లే 99.61 శాతం నమోదుసాధ్యమైందన్నారు. ఈ విజయంతో సంతృప్తి చెందకుండా 100 శాతం నమోదు లక్ష్యంగా ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని బీఎల్‌ఏలకు సూచించారు. ఇంకా నమోదు కాని అర్హులైన ఓటర్లను గుర్తించి వారి పేర్లు జాబితాలో చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. భవిష్యత్తులో కూడా పార్టీ



ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాల్లో ఇదే క్రమశిక్షణ, సేవాభావంతో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సర్ కార్యక్రమంలో 99.61 శాతం నమోదు సాధనకు కృషి చేసిన ప్రతి బీఎల్‌ఏ,పార్టీ నాయకుడు, కార్యకర్తకు మరోసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

- **సీసీ కెమెరాలతో నేరాలపై నిఘా పెంచాలి.**
- **ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలి.**
- **పెండింగ్ కేసుల పరిష్కారం వేగవంతం చేయాలి.**
- **కౌడిపల్లి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 28 (జన సంఘర్షణ)
ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు పెండింగ్ కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేసి బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం కౌడిపల్లి పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ నిర్వహణ, రికార్డులు,పెండింగ్ కేసులు, నేర నియంత్రణ చర్యలు, సిబ్బంది విధి నిర్వహణ,స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించిన ఎస్పీ వాటి పరిష్కార ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం అందేలా




చర్యలు తీసుకోవాలని కౌడిపల్లి ఎస్ఐ అమర్‌కు సూచించారు.కేసుల దర్యాప్తు,పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా సమయపాలనతో విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షించిన ఎస్పీ.. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ప్రతిరోజూ నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా 765ఇ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించిన ఎస్పీ ప్రధాన కూడళ్లు,వ్యాపార ప్రాంతాలు, ఇతర కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు.పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి ఫిర్యాదులను వెంటనే స్వీకరించి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ సూచించారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన ఆయన విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ తనిఖీలలో ఎస్పీ వెంట ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సందీప్‌రెడ్డి, నర్సాపూర్ సీఐ రంగా కృష్ణ, ఎస్ఐ అమర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాల నివారణకు అవగాహనే ఆయుధం

- **పేకాట బెట్టింగ్‌పై ఉక్కుపాదం.**
- **సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలి.**
- **వెల్దుర్తి స్టేషన్‌లో అదనపు ఎస్పీ ఆకస్మిక తనిఖీ.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 28 (జన సంఘర్షణ)



ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్ సూచించారు. మంగళవారం వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు,వివిధ రిజిస్టర్లు, కేసు డైరీలు,పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించారు.ఆయా కేసుల దర్యాప్తు పురోగతిని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని ఎస్ఐ కర్ణాకర్‌రెడ్డికి సూచించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణ, లాకప్ గదులు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. సిబ్బందితో సమావేశమై స్థానిక శాంతిభద్రతల పరిస్థితిపై సమీక్షించారు. నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.పేకాట,ఆన్‌లైన్ గేమింగ్,బెట్టింగ్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని అదనపు ఎస్పీ ఆదేశించారు. నిర్వాహకులతో పాటు వాటిలో పాల్గొనే వారిపై కూడా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించాలని, సైబర్ నేరాల నివారణకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను ఓపికగా విని సత్వరమే స్పందించాలని అదనపు ఎస్పీ సూచించారు. ప్రతి ఫిర్యాదుపై పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, పోలీసులపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా విధులు నిర్వహించాలని సూచించారు.

# మృతుడి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం

- **బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి సంతాపం.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 28 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం కామారం తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త హలావత్ వసంత్ నాయక్ మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం పార్టీ కార్యకర్తల ద్వారా వారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ రాములు నాయక్, మాజీ ఎంపీటీసీ మునియా నాయక్, వినోద్ నాయక్, కిషన్ నాయక్, మంగ నాయక్, గ్రామ సర్పంచ్ మోహన్ నాయక్, రవీందర్ నాయక్, గ్రామ ఉపసర్పంచ్ నరేష్ నాయక్, వార్డు సభ్యులు మోహన్ నాయక్, గణేష్ నాయక్, రవీందర్ నాయక్, దేవుల తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో మురికి కాలువలు, లోతట్టు ప్రాంతాలు పరిశీలించిన ఐ మెదక్ మున్సిపల్ చైర్మన్, కమిషనర్, మున్సిపల్ సిబ్బంది

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 28 (జన సంఘర్షణ)
ప్రస్తుత వర్షా కాలంలో గత రెండు రోజులు నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు మున్సిపల్ కమిషనర్ నవీన్, మెదక్ పట్టణంలోని 12, 18 మరియు 29 వార్డులలో వార్డు కౌన్సిలర్ గార్లతో కలిసి పర్యటించి వార్డులలో గల లోతట్టు ప్రాంతాలను మరియు మురికి కాలువలను పరిశీలించడం జరిగింది. కురుస్తున్న వర్షాల వలన వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగిన తక్షణ ముందస్తు చర్యలు తీసుకొని ప్రజలకు మరియు వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ గారిని ఆదేశించడం జరిగింది.ఈ పర్యటనలో చైర్పర్సన్, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్ గార్లు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





## అద్వాన స్థితిలో ప్రభుత్వ బాలికల కళాశాల పరిస్థితి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 28 (జన సంఘర్షణ)





మెదక్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల అద్వాన స్థితిలో ఉందని మెదక్ జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిధులు ఉన్న కళాశాలలకు హాస్టల్స్ కు నిధులు కేటాయించకపోవడం శోచనీయమని మండి పడ్డారు. మంగళవారం రోజున బీజేవైఎం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ బాలుర జూనియర్ కళాశాలకువెళ్ళి అక్కడ ఉన్న పారిశుద్ధంపై కళాశాల ప్రిన్సిపల్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా బీజేవైయం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మెదక్ పట్టణంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వద్ద వర్షపు నీరు చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు నీరు రావడంతో పాటు పాములు కూడా రావడం జరుగుతుంది వర్షం పడితే కళాశాలకు వెళ్లే దారే లేదు విద్యార్థులని వారి సమస్యలు పట్టించుకునే పరిస్థితి మెదక్ పట్టణంలో లేదు స్థానిక ఎమ్మెల్యే కూడా సమస్య ఉందని తేల్వడం లేదా ఇప్పటికైనా అధికారులు ఎమ్మెల్యే స్పందించి కళాశాల వద్ద సమస్యను పరిష్కరించాలని బీజేవైయం డిమాండ్ చేస్తుంది ప్రభుత్వాలు మరీనా ప్రభుత్వ బాలికల కళాశాల పరిస్థితి మాత్రం మారలేదు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలిగినా దానికి బాధ్యత స్థాని ఎమ్మెల్యే అధికారులు బాధ్యత వహించాలి అని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.ఇప్పటికైనా సమస్య పరిష్కారం చెయ్యకపోతే విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు

## యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన

❑ పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలి.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 28 (జన సంఘర్షణ)




మెదక్ జిల్లాలో 21 మండల కేంద్రంలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్స్ రాని పరిస్థితి నెలకొందని యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ అన్నారుఈ సందర్భంగా యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి జాయింట్ కలెక్టర్ 26 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు జగన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు కూడా విద్యాశాఖ మంత్రినీ కేటాయించకపోవడంతో విద్యారంగం మొత్తం ఎక్కడ వేసినా గొంగడి అక్కడే అన్నట్లుగా పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం లేక విద్యార్థులు ఆకలికి అలమటిస్తున్నారని ఆయన అన్నారు. మెదక్ జిల్లాలో సంక్షేమ హాస్టల్ల పరిస్థితి దారుణంగా ఉందని మెను ప్రకారం భోజనం పెట్టడం లేదని ఆయన అన్నారు కేజీబీవీ హాస్టల్ నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి ప్రతి హాస్టళ్లకు ఇప్పటివరకు కూడా సామాగ్రి అందడం లేదని ఆయన అన్నారు. మారుమూల గ్రామాలకు బస్సులు తిరగడం లేదని ఆయన అన్నారు. పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ప్రైవేట్ స్కూళ్లపై డిఇఓ పట్టించుకోవడంలేదని అధిక ఫీజులను అరికట్టాలని అన్నారు. జిల్లాలో పీజీ కళాశాల ఏర్పాటు చేయాలని అద్దె భవనాలలో నడుస్తున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ల ముట్టడి చేపట్టడం జరుగుతుందని మెదక్ జిల్లాలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా సమస్యలపై నిరసన వ్యక్తం చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి భూపాల్, నాయకులు అభి, ప్రవీణ్ ,వినయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాతూర్ గ్రామంలో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు శిక్షణజీవ ఎరువుల పంపిణీ

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 28 (జన సంఘర్షణ)




డాక్టర్ రామానాయుడు ఎకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్, కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), తునికి ఆధ్వర్యంలో ప్రాజెక్టు కింద మెదక్ జిల్లా, మెదక్ మండలం పాతూర్ గ్రామంలో రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన శిక్షణ కార్యక్రమంతో పాటు జీవ ఎరువుల పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సాంబాజీ నల్కర్, సీనియర్ శాస్త్రవేత్త ఒ అధిపతి, కేవీకే--మెదక్, సేంద్రియవ్యవసాయంలో దేశీ ఆవుల ప్రాముఖ్యతను వివరించారు. దేశీ ఆవుల ఆధారంగాతయారుచేసేజీవామృతం, ఘన జీవామృతం వంటి సేంద్రియ ఇన్‌పుట్లు భూసారాన్ని పెంపొందించడంలో రసాయన ఎరువులవినయోగం తగ్గించడంలోస్థిరమైన వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని రైతులకు తెలియజేశారు. శ్రీనివాస్, శాస్త్రవేత్త(హార్టికల్చర్),కేవీకే--మెదక్, ఉద్యాన పంటల్లో సమగ్ర పురుగుల యాజమాన్యం సమగ్ర పోషక యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు.పర్యావరణ హిత పద్ధతుల ద్వారా పంటల దిగుబడి, నాణ్యతను మెరుగుపరచే అంశాలను వివరించారు.శ్రీకాంత్, శాస్త్రవేత్త, కేవీకే--మెదక్, సేంద్రియ వ్యవసాయంలో జీవ ఎరువుల ప్రాధాన్యత, వరి మరియు కూరగాయల పంటల్లో జీవ ఎరువుల వినియోగ విధానాలను రైతులకు ప్రదర్శించి వివరించారు.జీవ ఎరువుల వినియోగం ద్వారా భూసారం, సూక్ష్మజీవుల చురుకుదనం పెరిగి పంటల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు జీవ ఎరువులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన 50 మంది రైతులు, పాతూర్ సర్పంచ్ నాగలక్ష్మి, వార్డు మెంబెర్స్ పిట్ల. నరేష్ , దౌడ్ల.సిద్ధిరాములు మొదలగు వారు పాల్గొన్నారు.

## రామాయంపేట ఏడిదుల ఎల్లమ్మ బోనాల కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 28 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని ఏడీదులఎల్లమ్మ బోనాల కార్యక్రమంలో విచ్చేసినటువంటి మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి గారు మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ రేణుక ఎల్లమ్మ యూత్ తరఫున సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ నాయకులు హాస్నోదీన్, శ్రీకాంత్ సాగర్, రోయల నవీన్, శ్రావణ్ గౌడ్, మహేష్, శ్రీను, శివ, శ్రీదర్, హరీష్ మరియు బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

❑ మన బాన్సువాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే యంగ్ డైనమిక్ లీడర్ ....
❑ యువ నాయకులు మాల్యాద్రి రెడ్డి అన్నకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

బాన్సువాడ ప్రతినిధి/జూలై 28/(జన సంఘర్షణ)






ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, ఎందరో ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచి, "నేనున్నాను" అంటూ భరోసా కల్పిస్తూ, ప్రజల కష్టాలు తీర్చేందుకు నిరంతరం కృషి చేసే ప్రజా నాయకుడు మాల్యాద్రి రెడి. ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న యువరత్న నాయకుడు, రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. ఈ జన్మదినం సందర్భంగా మీకు ఆయురారోగ్యాలు, ఆనందం, మనశ్శాంతి, సుఖ సంతోషాలు ఎల్లప్పుడూ కలగాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి స్తున్నాము. రాబోయే కాలంలో ప్రజల ఆశీస్సులతో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, బాన్సువాడ నియోజక వర్గానికి భవిష్యత్ ఎమ్మెల్యేగా ప్రజలకు మరింత సేవ చేయాలని కోరుకుంటూ... మీ భవిష్యత్ జీవితం విజయవంతంగా, సుఖసంతోషాలతో, ఆనందమయంగా సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ... మీ,ఇట్లు,మీ అభిమానులు మరియుశ్రేయోభిలాషులు బాన్సువాడ నియోజకవర్గం ప్రజలు పేర్కొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా డాక్టర్ సీతలే రమేష్ ఆర్థిక సహాయం

❑ మానవత్వం చాటుకున్న సేవాభావం.. కుటుంబ సభ్యులకు రూ.24 వేల ఆర్థిక సాయం

కోటగిరి, జూలై 28 (జన సంఘర్షణ):



ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు డాక్టర్ సీతలే రమేష్. కోటగిరి మండల కేంద్రానికి చెందిన పాల సావిత్రి, పాల పోశెట్టి దంపతులు ఈ నెల 19న నిజామాబాద్ నుంచి కోటగిరికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా మోస్రా సమీపంలో వెనుక నుంచి ఓ మినీ వ్యాన్ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అంబులెన్స్‌కు సమాచారం అందించి క్షతగాత్రులను నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి నిజామాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఇప్పటికే వైద్య ఖర్చులు సుమారు రూ.2 లక్షల వరకు చేరుకోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు మానవతా దృక్పథంతో ఫోన్‌పే ద్వారా విరాళాలు అందించి తమవంతు సహాయం చేశారు. ఇదే విషయం స్వచ్ఛంద సేవా నాయకుల ద్వారా డాక్టర్ సీతలే రమేష్ దృష్టికి చేరింది. దీంతో ఆయన తన వాట్సాప్ స్టేటస్ ద్వారా విషయం అందరికీ తెలియజేసి, ఫోన్‌పే ద్వారా విరాళాలు సేకరించేందుకు కృషి చేశారు. ఈ ప్రయత్నంతో మొత్తం రూ.24,000 ఆర్థిక సహాయం సమకూరింది. అయితే దురదృష్టవశాత్తు చికిత్స పొందుతూ పాల సావిత్రి ఈ నెల 26న మృతి చెందారు. దీంతో ఆమె వైద్యం కోసం సేకరించిన రూ.24,000 మొత్తాన్ని సావిత్రి భర్త పాల పోశెట్టి, పిల్లలు మరియు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమయంలో తమ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచిన డాక్టర్ సీతలే రమేష్‌కు పాల సావిత్రి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పందిముక్కుల సాయిలు, దాత్తు పటేల్, సున్నం రాజు, సుధాకర్ రెడ్డి, పాల పోశెట్టి కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పలువురు పేర్కొన్నారు. డాక్టర్ సీతలే రమేష్ చేసిన ఈ సేవా కార్యక్రమం సమాజంలో మానవత్వానికి, సేవాభావానికి నిదర్శనంగా నిలుస్తుందని వారు కొనియాడారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలిచేందుకు మరింత మంది దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు.

## టీడబ్లుజేఎఫ్ కూకట్పల్లి అధ్యక్షుడు ఎర్ర యాకన్న ప్రధాన కార్యదర్శి నాగుల అంజిబాబు లకు ఘనంగా సన్మానం

❑ శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపిన గుమ్మడి రాజలింగం ఫౌండేషన్, శ్రేష్ట ఐ క్లినిక్ అధినేత డాక్టర్ గుమ్మడి కిరణ్.





హైదరాబాద్ సిటీ, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, జూలై 28, (జన సంఘర్షణ):
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిజెజీఫ్) కూకట్పల్లి నియోజకవర్గం అధ్యక్షులుగా ఎన్నికైన ఎర్ర యాకన్న, ప్రధాన కార్యదర్శిగా (జనరల్ సెక్రటరీ) నాగుల అంజిబాబులకు గుమ్మడి రాజలింగం ఫౌండేషన్, శ్రేష్ట ఐ క్లినిక్ అధినేత డాక్టర్ గుమ్మడి కిరణ్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ గుమ్మడి కిరణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు సమాజానికి సేవ చేసే దిశగా ఎర్ర యాకన్న సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించాలని ఆకాంక్షించారు. కూకట్పల్లి నియోజకవర్గంలోని జర్నలిస్టుల సంక్షేమం కోసం ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఆయన జర్నలిజం రంగంలో చేస్తున్న సేవలను అందరూ ప్రశంసించారు. సమాజంలో జరుగుతున్న అంశాలను ప్రజలకు నిజాయితీగా చేరవేస్తున్న జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి సీనియర్ జర్నలిస్ట్ పుట్టి నగేష్, అనిల్ కిషోర్,శివ, మహేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోడిచర్ల ఫీడర్‌పై కొత్త వీసీబీ ప్రారంభం

❑ మెరుగైన విద్యుత్ సరఫరాకు కొత్త పరికరం.. సాంకేతిక సమస్యలకు చెక్

పోతంగల్, జూలై 28 (జన సంఘర్షణ):




పోతంగల్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని 33/11 కేవీ కల్లూరు సబ్‌స్టేషన్‌లో కోడిచర్ల ఫీడర్‌పై ఏర్పాటు చేసిన నూతన వీసీబీ (ఎజదీ)ను బోధన్ డీఐ ముక్తార్ మంగళవారం ఛార్జ్ చేసి ప్రారంభించారు. కొత్త వీసీబీ అందుబాటులోకి రావడంతో కోడిచర్ల ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు, సాంకేతిక సమస్యలు వతరచూ ఏర్పడే విద్యుత్ అంతరాయాలు తగ్గే అవకాశం ఉందని డీఐ ముక్తార్ తెలిపారు. వినియోగదారులకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు విద్యుత్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ నవీన్ రెడ్డి, ఏఈ రాజేష్‌తో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జన సంఘర్షణ
బుధవారం 29 జులై 2026

# శ్రీ వేద హైస్కూల్‌లో ఘనంగా బోనాల సంబరాలు

- డీజే చప్పుళ్లతో హోరెత్తిన కోటగిరి.. పోతురాజుల వేషధారణలో చిన్నారుల సందడి
- సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పిన బోనాల ఊరేగింపు



కోటగిరి, జూలై 28 (జన సంఘర్షణ): బోనాల పండుగ సందడితో కోటగిరి మండల కేంద్రం మంగళవారం పండుగ శోభను సంతరించుకుంది. శ్రీ వేద హైస్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలు, సంప్రదాయ కళారూపాలు, చిన్నారుల ఉత్సాహభరిత ప్రదర్శనలతో ఘనంగా జరిగాయి. విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు పండుగల విశిష్టతను తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది భక్తిశ్రద్ధలతో బోనాలను ఎత్తుకొని ఆలయానికి తరలివెళ్లారు. చిన్నారులు పోతురాజుల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. డీజే చప్పుళ్ల మధ్య ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ విద్యార్థులు మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా బోనాల ఊరేగింపు నిర్వహించారు. చిన్నారుల సందడి.. డీజే హోరు.. బోనాల ఊరేగింపుతో కోటగిరి వీధులు పండుగ కళను సంతరించుకున్నాయి. సంప్రదాయ వేషధారణలతో విద్యార్థులు చేసిన ప్రదర్శనలు స్థానికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ఉత్సాహం, భక్తిశ్రద్ధలు, బోనాల ఊరేగింపు చూపరులను ఆకట్టుకుని పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చాయి. మన పండుగల వెనుక ఉన్న విశిష్టత, ఆచారాలు, సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు ప్రత్యక్షంగా పరిచయం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పాఠశాల కరస్పాండెంట్ తేల్ల అక్షర, డైరెక్టర్ తేల్ల రవికుమార్ తెలిపారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో భక్తిభావం, క్రమశిక్షణ, ఐక్యతతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం మరింత పెంపొందుతుందని వారు పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలోనే చిన్నారులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం అభినందనీయమని పలువురు స్థానికులు ప్రశంసించారు. పండుగలను కేవలం వేడుకలుగా కాకుండా మన సంప్రదాయాలను భావితరాలకు అందించే వేదికలుగా నిర్వహించడం ద్వారా చిన్నారుల్లో మన సంస్కృతిపై మరింత ఆసక్తి పెరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రేష్మ, నఫీజ్, సాయి, పవన్, సాయినాథ్, భీమ్‌రావు, చంద్రకళ, సంగీత, సుప్రియ, పూజా, రమ, సునీత, శిరీష, నాగరాజు, రాము తదితరులతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకలను విజయవంతం చేశారు.

# ప్రజల సమస్యలు తెలిసిన డాక్టర్...మున్సిపల్ శాఖకు సరైన నాయకుడు

- మున్సిపల్ శాఖకు సరైన నాయకుడు.
- తెలంగాణ పట్టణాభివృద్ధి రంగంలో ఇప్పుడు ఒక కొత్త పేరు చర్చకు వస్తోంది.
- ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 28 (జన సంఘర్షణ) యువ నాయకత్వానికి అవకాశం ఇవ్వాలి. కొత్త తరాన్ని రాజకీయాల్లో ప్రోత్సహించాలి అనే చర్చ జరుగుతున్న వేళ. మరి తెలంగాణ మున్సిపల్ శాఖకు కూడా ఒక యువ, విద్యావంతుడైన డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుకు అవకాశం ఇవ్వాలని రాష్ట్ర యువత కోరుకుంటోంది. మైనంపల్లి రోహిత్ రావు ఎంబిబిఎస్ పూర్తి చేసిన డాక్టర్ రెండు గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యావంతుడిగా ఆయనకు ప్రజల అవసరాలు,సమస్యల పట్ల అవగాహన ఉంది. ఒక పట్టణం ఎదుర్కొనే సమస్యలు ఏంటి? ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు ఎలా అందించాలి?వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలకు తగ్గట్టుగా మున్సిపల్ సేవల్లో ఎలాంటి మార్పులు అవసరం? ఇలాంటి అంశాలను అర్థం చేసుకునే కొత్తతరం నాయకత్వం మున్సిపల్ శాఖకు అవసరమనే అభిప్రాయం ఇప్పుడు వినిపిస్తోంది.ఒక డాక్టర్ శరీరంలోని సమస్యను గుర్తించి చికిత్స చేస్తాడు.మరి మన పట్టణాల్లోని సమస్యలను గుర్తించి పరిష్కరించే బాధ్యత కూడా ఒక డాక్టర్‌కు అప్పగిస్తే? మెరుగైన పారిశుధ్య వ్యవస్థ. ఆధునిక డ్రైనేజ్, రోడ్లు. ప్రజలకు వేగవంతమైన మున్సిపల్ సేవలు... పచ్చదనంతో కూడిన పరిశుభ్రమైన పట్టణాలు...సాంకేతికత ఆధారిత పారదర్శక పాలన. ఇవే రేపటి తెలంగాణ పట్టణాభివృద్ధికి అవసరమైన మార్పులు.అందుకేప్రజల సమస్యలు తెలిసిన డాక్టర్. యువత ఆలోచనలకు దగ్గరగా ఉన్న ఎమ్మెల్యే కొత్తతరం తెలంగాణకు ప్రాతినిధ్యం వహించే నాయకుడు. డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుకు మున్సిపల్ శాఖ బాధ్యతలు అప్పగించాలని యువతకు అవకాశం ఇవ్వాలని చెప్పడం ఒక అడుగు.ఆ అవకాశాన్ని బాధ్యతగా మార్చడం మరో అడుగు!తెలంగాణ పట్టణాభివృద్ధిలో కొత్త అధ్యాయం మొదలవ్వాలంటే... డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుకు మున్సిపల్ శాఖ బాధ్యతలు అప్పగించాలని యావత్ తెలంగాణ రాష్ట్ర యువత, ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజల సమస్యలు తెలిసిన డాక్టర్...మున్సిపల్ శాఖకు సరైన నాయకుడు!తెలంగాణ పట్టణాభివృద్ధి రంగంలో ఇప్పుడు ఒక కొత్త పేరు చర్చకు వస్తోంది.డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు.యువ నాయకత్వానికి అవకాశం ఇవ్వాలి.కొత్త తరాన్ని రాజకీయాల్లో ప్రోత్సహించాలి అనే చర్చ జరుగుతున్న వేళ.మరి తెలంగాణ మున్సిపల్ శాఖకు కూడా ఒక యువ, విద్యావంతుడైన డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుకు అవకాశం ఇవ్వాలని రాష్ట్ర యువత కోరుకుంటోంది.మైనంపల్లి రోహిత్ రావు... ఎంబీబీఎస్ పూర్తి చేసిన డాక్టర్. రెండు గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యావంతుడిగా ఆయనకు ప్రజల అవసరాలు, సమస్యల పట్ల అవగాహన ఉంది. ఒక పట్టణం ఎదుర్కొనే సమస్యలు ఏంటి?ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు ఎలా అందించాలి?వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలకు తగ్గట్టుగా మున్సిపల్ సేవల్లో ఎలాంటి మార్పులు అవసరం?ఇలాంటి అంశాలను అర్థం



చేసుకునే కొత్తతరం నాయకత్వం మున్సిపల్ శాఖకు అవసరమనే అభిప్రాయం ఇప్పుడు వినిపిస్తోంది. ఒక డాక్టర్ శరీరంలోని సమస్యను గుర్తించి చికిత్స చేస్తాడు...మరి మన పట్టణాల్లోని సమస్యలను గుర్తించి పరిష్కరించే బాధ్యత కూడా ఒక డాక్టర్‌కు అప్పగిస్తే? మెరుగైన పారిశుధ్య వ్యవస్థ...ఆధునిక డ్రైనేజ్, రోడ్లు...ప్రజలకు వేగవంతమైన మున్సిపల్ సేవలు...పచ్చదనంతో కూడిన పరిశుభ్రమైన పట్టణాలు...సాంకేతికత ఆధారిత పారదర్శక పాలన...ఇవే రేపటి తెలంగాణ పట్టణాభివృద్ధికి అవసరమైన మార్పులు. తెలంగాణ పట్టణాభివృద్ధిలో కొత్త అధ్యాయం మొదలవ్వాలంటే మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుకు మున్సిపల్ శాఖ బాధ్యతలు అప్పగించాలని యావత్ తెలంగాణ రాష్ట్ర యువత, ప్రజలు కోరుతున్నారు.

# తూకం లేకుండానే రేషన్ డీలర్లకు బియ్యం సరఫరా?

- గోదాం ఇన్‌చార్జిలు, రవాణా కాంట్రాక్టర్ల తీరుపై డీలర్ల ఆందోళన
- బియ్యం పరిమాణంలో తేడాలు వస్తున్నాయంటూ ఆరోపణలు.. సమగ్ర విచారణకు డిమాండ్



వర్ని,/ జూలై 28 /(జన సంఘర్షణ) రేషన్ దుకాణాలకు ప్రభుత్వం సరఫరా చేసే బియ్యం రవాణా వ్యవహారంలో గోదాం ఇన్‌చార్జిలు, రవాణా కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వర్ని, చందూర్, మోస్రా, కోటగిరి, రుద్రూర్ మండలాలకు చెందిన రేషన్ డీలర్లు ఆరోపిస్తున్నారు. బియ్యాన్ని తూకం వేయకుండానే రేషన్ దుకాణాలకు సరఫరా చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డీలర్ల ఆరోపణల ప్రకారం.. ప్రధాన గోదాములు, పౌర సరఫరాల శాఖకు సంబంధించిన గోదాముల నుంచి బియ్యాన్ని తూకం వేయకుండానే వాహనాల్లో లోడ్ చేసి పంపిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో తమకు కేటాయించిన బియ్యం పూర్తిస్థాయిలో అందడం లేదని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరఫరా సమయంలో బియ్యం పరిమాణాన్ని ఖచ్చితంగా తూకం వేసి అందించాల్సి ఉన్నప్పటికీ నిబంధనలు పాటించడం లేదని ఆరోపించారు. అదేవిధంగా గోదాం ఇన్‌చార్జిలు, బియ్యం రవాణాకు అనుమతి పొందిన లారీ కాంట్రాక్టర్లు నిబంధనలను పట్టించుకోవడం లేదని డీలర్లు ఆరోపిస్తున్నారు. మూడు నెలలకు సంబంధించిన బియ్యాన్ని ఒకేసారి సరఫరా చేయడం వల్ల బియ్యం పరిమాణంలో తేడాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సరైన స్పందన కనిపించడం లేదని వారు వాపోయారు. మరోవైపు టెండర్లలో పేర్కొన్న లారీలకు బదులుగా ఇతర వాహనాలను ఉపయోగించి బియ్యం రవాణా చేస్తున్నారనే ఆరోపణలు కూడా డీలర్ల నుంచి వినిపిస్తున్నాయి. రేషన్ బియ్యం సరఫరా వ్యవహారంలో పారదర్శకత తీసుకురావాలని, ప్రతి దశలోనూ తూకం ప్రక్రియను పక్కాగా అమలు చేయాలని వారు కోరుతున్నారు. రేషన్ బియ్యం సరఫరాలో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డీలర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులైన గోదాం ఇన్‌చార్జిలు, రవాణా కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో రేషన్ బియ్యం అందేలా అధికారులు పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని కోరారు.

# ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే మదన్ మోహన్

- ఈ విజయానికి కృషి చేసిన సదాశివనగర్, ఎల్లారెడ్డి, రాజంపేట్ మండలాల బిఎల్‌ఏలు...

కామారెడ్డి జిల్లా ; ఎల్లారెడ్డి జూలై 28/(జన సంఘర్షణ)




కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని మూడు మండలాల లో ఎస్ఐఆర్ కార్యక్రమం 100% పూర్తయిందనీ సదాశినగర్ మండలంలోని 39 బూతులు ఎల్లారెడ్డి మండలంలోని 44 బూతులు రాజంపేట మండలంలోని 16 బూతులు విజయవంతంగా పూర్తి చేసి ఈ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ప్రత్యేకంగా బిఎల్‌ఏలకు పార్టీ మండల అధ్యక్షులకు గ్రామ సర్పంచులకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు మండల సీనియర్ నాయకులకు కోఆర్డినేటర్లకు యువత నాయకులు మరియు కార్యకర్తలకు ఎన్ఎస్ యు ఐ సభ్యులకు మహిళా సంఘాల సభ్యులకు మహిళా నాయకులకు మీ అందరి సమిష్టి కృషి అంకిత భావం వల్లే ఈ 100% విజయాన్ని సాధించగలిగాం ఇదే ఉత్సాహంతో ఐక్యతతో రాబోయే కార్యక్రమాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ మీ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు అంటూ ఎమ్మెల్యే మదన్ మోహన్ సోషల్ మీడియా ద్వారా తెలిపారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే మదన్ మోహన్

- గండిమాసానిపేట వార్డు ప్రజల చిరకాల కల సాకారం

కామారెడ్డి జిల్లా :ఎల్లారెడ్డి జూలై 28/(జన సంఘర్షణ)



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఇచ్చిన మాట కి కట్టుబడి గండి మాసానిపేట్ కు ప్రత్యేక చొరవతో రూ.1 కోటి వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఎన్నో సంవత్సరాలుగా గండిమాసానిపేట వార్డు ప్రజలు ఎదురుచూస్తున్న ఈ రోడ్డు నిర్మాణం ఇప్పుడు వాస్తవ రూపం దాల్చడంతో ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, మాట మీద నిలిచే నాయకుడిగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మరోసారి తన నిబద్ధతను చాటుకున్నారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం గండిమాసానిపేట అభివృద్ధి చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుంది. ఈ చారిత్రాత్మక రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే మదన్ మోహన్ కు గండిమాసానిపేట వార్డు ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మా కలను నిజం చేసిన నాయకుడు మదన్ మోహన్ అంటూ స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# విత్తనమేల కార్యక్రమం

- రామాయంపేట రైతు వేదిక లో జరిగింది.
- కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్, మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజులు హాజరయ్యారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 28 (జన సంఘర్షణ)



రామాయంపేట రైతు వేదికలో విత్తన మేళ కార్యక్రమం,ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటల సాగు రైతు నేస్తం 100 వ ఎపిసోడ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్, మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు, ముఖ్యఅతిథిగా రావడం జరిగింది,ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ప్రజా ప్రతినిధులకు,రైతు సోదరులకు అవగాహన కల్పించడం జరిగింది.మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు వివరించిన విషయాలు రైతులకు చేరువయ్యే విధంగా ప్రయత్నం చేసి రైతుల అభ్యున్నతికి పాటుపడాలని సూచించడం జరిగింది.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
బుధవారం
29 జులై 2026

# కామారెడ్డి జిల్లాలో నకిలీ ధృవీకరణ పత్రాల గుట్టురట్టు.. ముగ్గురు అరెస్ట్!

- కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలే లక్ష్యంగా అక్రమాలు..
- నకిలీ రబ్బరు ముద్రలు, కంప్యూటర్ పరికరాలు స్వాధీనం..
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్..

కామారెడ్డి జిల్లా/జూలై 28/(జన సంఘర్షణ)

కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన ఆర్థిక సహాయాన్ని పొందేందుకు నకిలీ ధృవీకరణ పత్రాలను సృష్టిస్తున్న ముగ్గురు నిందితులను కామారెడ్డి టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి నకిలీ రబ్బరు ముద్రలు, కంప్యూటర్ పరికరాలు మరియు డిజిటల్ ఆధారాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ తెలిపారు. ఘటన వివరాలు: కామారెడ్డి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఆర్ఎంఓ (=మీా) గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ చందారి సంతోష్ గతేడాది జూలై 22న పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన పేరుతో మరియు అధికారిక హోదాతో జారీ చేసినట్లుగా ఉన్న వయస్సు ధృవీకరణ పత్రాలు, మొదటి వివాహ ధృవీకరణ పత్రాలపై ఎవరో తన ప్రమేయం లేకుండా నకిలీ సంతకాలు చేసి, తన అధికారిక రబ్బరు ముద్రను దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కోసం వీటిని వాడుతున్నట్లు గుర్తించి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రెండు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ పర్యవేక్షణలో, టౌన్ ఎస్‌హెచ్ఓ నరహరి మరియు సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలు సాంకేతిక ఆధారాల ఆధారంగా దర్యాప్తును ముమ్మరం చేశాయి. విశ్వసనీయ సమాచారం మేరకు భిక్కనూరులోని 'లహరి జిరాక్స్ అండ్ ఆన్‌లైన్ సెంటర్'పై పోలీసులు తనిఖీలు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నేరస్థుల మోడస్ ఆపరేండి (వీశీఐఱం రాజూవతీఱఅఎఱ): అధిక వసూళ్లు: ప్రధాన నిందితులు తోడెంగల రాజా నరేందర్, తోడెంగల రాజలింగం




భిక్కనూర్‌లో ఆన్‌లైన్ కేంద్రం నిర్వహిస్తూ.. పథకాల కోసం దరఖాస్తు చేసుకునే వారి నుండి వివాహ పత్రికలు, ఆధార్, కుల, ఆదాయ పత్రాలు సేకరించి ప్రతి దరఖాస్తుకు రూ.4,500 నుండి రూ.5,000 వరకు వసూలు చేసేవారు. నకిలీ ముద్రల సృష్టి: ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న బోయిని ప్రసాద్‌తో కుమ్మక్కై, వైద్యాధికారుల అసలు సంతకాలు లేకుండా నకిలీ సంతకాలు మరియు నకిలీ రబ్బరు ముద్రలతో వయస్సు, వివాహ ధృవీకరణ పత్రాలను తయారు చేసేవారు. ఆన్‌లైన్ దరఖాస్తులు:వీటిని అసలు పత్రాలుగా భ్రమింపజేస్తూ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వ నిధులను అక్రమంగా కాజేస్తున్నట్లు తేలింది. అరెస్టు అయిన నిందితులు: తోడెంగల రాజా నరేందర్ (భిక్కనూరు,) తోడెంగల రాజలింగం (భిక్కనూరు), బోయిని ప్రసాద్ - అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి (భిక్కనూరు) నిందితులను అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరుస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ అక్రమ దరఖాస్తుల సంఖ్య, ప్రభుత్వానికి జరిగిన నష్టం మరియు ఈ నెట్‌వర్క్‌లో ఇంకెవరైనా ప్రమేయం ఉందనే కోణంలో లోతుగా దర్యాప్తు కొనసాగుతోంది. స్వాధీనం చేసుకున్న వస్తువులు: కంప్యూటర్ జూఖ, రాజణ మానిటర్, కీబోర్డ్, మౌస్, 3 మొబైల్ ఫోన్లు, నకిలీ రబ్బరు ముద్రలు, స్టాంప్ ప్యాడ్, నకిలీ సంతకాలకు వాడిన పెన్నులు, డిజిటల్ రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన డీఎస్పీ మధుసూదన్, టౌన్ ఎస్‌హెచ్ఓ నరహరి మరియు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అక్రమంగా దుర్వినియోగం చేసేవారిపై ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని,కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# కారు బోల్తా.. ముగ్గురికి తీవ్ర గాయాలు

- కల్వర్టును ఢీకొని అదుపుతప్పిన కారు.
- నిజామాబాద్ ఆసుపత్రికి తరలింపు

నస్రుల్లాబాద్, జూలై 28 (జన సంఘర్షణ):



నస్రుల్లాబాద్ మండలం దుర్కి శివారులోని నర్సింగ్ కళాశాల ఎదుట మంగళవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి కల్వర్టును ఢీకొని బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న బోధన్ మున్సిపల్ చైర్మన్ కుటుంబ సభ్యులు ముగ్గురు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి క్షతగాత్రులను కారులో నుంచి బయటకు తీసి, 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అనంతరం తీవ్రంగా గాయపడిన వారిని 108 అంబులెన్స్‌లో నిజామాబాద్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది. ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది. ఘటనపై సంబంధిత పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

# మెదక్‌లో 99 శాతం ఎస్ఐఆర్ పూర్తి

- బీఎల్ఏలకు రూ.14 లక్షల ప్రోత్సాహక నగదు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు.
- కాంగ్రెస్ శ్రేణుల కృషితో మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో 99 శాతం ఎస్ఐఆర్ పూర్తి.
- ఎస్ఐఆర్ పురోగతిపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే డా. రోహిత్ రావు -- ఉత్తమ బీఎల్ఏలకు సన్మానం
- మెదక్‌లోని మంజీరా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా ఎస్ఐఆర్ సమీక్ష సమావేశం.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 28 (జన సంఘర్షణ)







మెదక్ పట్టణంలోని మంజీరా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అధ్యక్షతన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు,మండల అధ్యక్షులు,మున్సిపల్ కౌన్సిలర్లు,పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. రోహిత్ రావు మాట్లాడుతూ.. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియ 99 శాతం పూర్తయిందని తెలిపారు.ఈ ఘనత కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు, గ్రామస్థాయి కార్యకర్తలు, స్థానిక నాయకత్వం నిరంతర కృషి ఫలితమని ఆయన పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రారంభమైన వెంటనే పార్టీ యంత్రాంగం పూర్తిస్థాయిలో రంగంలోకి దిగి విజయవంతంగా అమలు చేసిందన్నారు.ఇంకా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయని అర్హులైన ప్రతి ఓటరు వెంటనే తమ వివరాలను పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అవసరమైన సహాయం, మార్గదర్శకత్వం అందించేందుకు కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో విశేషంగా శ్రమించిన పార్టీ కార్యకర్తలను ప్రోత్సహిస్తూ 278 మంది బీఎల్ఏలకు ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున మొత్తం రూ.14 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని ప్రకటించి అందజేశారు.ఇది వారి సేవలకు గుర్తింపుగా అందిస్తున్న చిన్న కానుక మాత్రమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా తమ తమ మండలాల్లో 100 శాతం ఎస్ఐఆర్ పూర్తి చేసిన ఇద్దరు బీఎల్ఏలను ప్రత్యేకంగా సన్మానించి, వారి అంకితభావాన్ని అభినందించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అంజనేయులు గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్. రోహిత్ రావు స్వయంగా ప్రారంభం నుంచి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ బీఎల్ఏలు, మండల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులతో నిరంతర సమన్వయం కొనసాగించడంతోనే ఈ విజయాన్ని సాధించగలిగామని అన్నారు.ఈ సమావేశంలో స్థానిక కాంగ్రెస్ అధ్యక్షుడు. గంగాధర్, పార్టీ ప్రజాప్రతినిధులు,బీఎల్ఏలు, మున్సిపల్ కౌన్సిలర్లు,మండల అధ్యక్షులు,పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. నియోజకవర్గంలో మిగిలిన ఎస్ఐఆర్ ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు అనుసరించాల్సిన కార్యాచరణపై సమావేశంలో చర్చించారు.

# జాతీయ రహదారులపై ఆక్రమణలకు చెక్..

- అతివేగ నియంత్రణకు కఠిన చర్యలు
- హైవే టాస్క్‌ఫోర్స్ ద్వారా ఆక్రమణల తొలగింపు
- పోలీసులకు స్పీడ్ లేజర్ గన్స్ అందజేయాలని సూచన
- ఎస్ఎస్ నగర్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు 2026 జనవరికి పూర్తి

కామారెడ్డి, జూలై 28 (జన సంఘర్షణ):



జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడంతో పాటు జాతీయ రహదారులపై ప్రయాణికుల భద్రతను మరింత పెంచే లక్ష్యంతో మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్‌లో జిల్లా రహదారి భద్రత కమిటీ (ఙ=ాజ) సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ, జాతీయ రహదారుల అధికారులు, పోలీసు శాఖ, రోడ్లు భవనాల శాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రధానంగా ఎన్‌హెచ్-44, ఎన్‌హెచ్-161 జాతీయ రహదారులపై ఉన్న ఆక్రమణల తొలగింపు, అతివేగ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. జాతీయ రహదారులపై ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు రూపొందించిన ప్రతిపాదనలను నూతనంగా ఏర్పాటు చేసిన హైవే టాస్క్‌ఫోర్స్ కమిటీ ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు అతివేగంగా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. ఇందుకోసం ఎన్‌హెచ్-161 రహదారి అథారిటీ పోలీసు శాఖకు స్పీడ్ లేజర్ గన్స్ అందజేయాలని సూచించారు. స్పీడ్ లేజర్ గన్స్ ద్వారా అతివేగంగా ప్రయాణించే వాహనాలను గుర్తించి, నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఎన్‌హెచ్-161 పరిధిలోని పలు రహదారి భద్రత సమస్యలను సమావేశంలో సమీక్షించారు. ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను గుర్తించి సంబంధిత శాఖలు సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రహదారులపై ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్-44లో ఎస్ఎస్ నగర్ వద్ద నిర్మాణంలో ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి (ఖీంబీ) పనులు 2026 జనవరి నాటికి పూర్తవుతాయని జాతీయ రహదారుల అధికారులు సమావేశంలో వెల్లడించారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి అందుబాటులోకి వస్తే రహదారి దాటే పాదచారులకు మరింత భద్రత కలగడంతో పాటు ప్రమాదాల నివారణకు దోహదపడుతుందని అధికారులు తెలిపారు.జాతీయ రహదారులపై ఆక్రమణల తొలగింపు, అతివేగ నియంత్రణ, పాదచారుల భద్రతకు సంబంధించిన చర్యలను వేగవంతం చేయడం ద్వారా జిల్లాలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు.

# వ్యవసాయ సాంకేతికత వైపు ప్రభుత్వం అడుగులు

- రైతు నేస్తం కార్యక్రమంతో రైతాంగానికి వ్యవసాయ విషయాల పట్ల స్పష్టమైన అవగాహన.
- రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.
- వ్యవసాయ సాంకేతికత వైపు ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 28 (జన సంఘర్షణ)







హైదరాబాదు నుంచి, మంగళవారం మంత్రి వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల్లోని మండలాల రైతు వేదికల ద్వారా అధికారులు, రైతులతో రైతు నేస్తం 100వ ఎపిసోడ్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. వ్యవసాయాన్ని సులభంగా, లాభసాటిగా మార్చేందుకు సాంకేతికతను వ్యవసాయ రంగానికి జోడించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆరుతడి పంటలు సాగు చేయాలన్నారు. ఉద్యానవన పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల అధిక లాభాలు వస్తాయని వివరించారు. నేల స్వభావం, నీటి లభ్యత, దిగుబడి, మార్కెటింగ్ సౌకర్యం,తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటలు సాగు చేయాలన్నారు.ప్రతి రైతు పంట మార్పిడి విధానాలు పాటించాలని పేర్కొన్నారు. మోతాదుకు మించి ఎరువులను వాడరాదని తెలిపారు.రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రపంచ సమాచారాన్ని మొత్తం రైతు ముంగిట్లో ఉంచుతున్నామని అన్నారు.మున్ముందు రైతులు పెద్ద సంఖ్యలో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.రైతు నేస్తం కార్యక్రమం ద్వారా అధికారులు,వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా రైతుల్లో పంటలకు సంబంధించి అనేక అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మండల స్థాయి వ్యవసాయ అధికారులంతా తప్పనిసరి ప్రతిరోజు రైతుల మధ్య ఉండాలని చెప్పారు. మంత్రితో నేరుగా,మండలాల నుంచి రైతువేదికల ద్వారా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన పలువురు రైతులు మాట్లాడుతూ, వారు అవలంబించిన పంట మార్పిడి విధానాలు, పొందిన లబ్ధి వివరాలుపంచుకున్నారు.పలువురు ఆదర్శ రైతులను మంత్రి సన్మానించారు.రామాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదిక నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, రైతు వేదికలో నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారని అన్నారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ సంబంధ అనేక అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కలుగుతుందని చెప్పారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి పంటలు సాగుచేసుకోవాలని రైతులకు సూచించారు.జిల్లాలో కోతుల సమస్య నివారించేందుకు ప్రణాళికలు చేస్తున్నామని, కోతుల నివారణ కోసం జిల్లా అధికారులు ఆదిలాబాద్ జిల్లాను త్వరలో పర్యటిస్తారు అన్నారు. కోతుల నివారణకు అదిలాబాద్ జిల్లాలో అవలంబించిన పద్ధతులను అధ్యయనం చేసి మెదక్ జిల్లాలో ప్రతిష్టమైన ప్రణాళికతో కోతుల నివారణ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఉత్తమ రైతులు, వ్యవసాయ అధికారులను అభినందించి, వారికి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ ఉద్యానవన పంటల అధికారి ప్రతాప్ సింగ్, రామయంపేట మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్మన్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అధికారుల వేధింపులు తట్టుకోలేక పురుగుల మందు తాగిన గిరిజన రైతు

కామారెడ్డి : జూలై 28 :(జన సంఘర్షణ ప్రతినిధి)




ఫారెస్ట్ అధికారుల వేధింపులు తట్టుకోలేక రాజంపేట మండలం షేర్ శంకర్ తండా గిరిజన రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి సిపిఎం నాయకులు పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఫారెస్ట్ అధికారి జయశ్రీ వేధింపులు తట్టుకోలేకనే గిరిజన రైతు పురుగుల మందు తాగిందని ఫారెస్ట్ అధికారులు బహిరంగంగానే గిరిజన రైతులను చనిపోమని చెప్పడం బెదిరించడం సిగ్గుచేటని అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అంబానీ అదానిలకు వేల ఎకరాల భూమి రూపాయి లేకుండా లీజుకు ఇస్తే మొత్తం అడవుల్ని ధ్వంసం చేస్తున్న పట్టించుకోని బిజెపి ప్రభుత్వం తండాలలో గ్రామాలలో ఒక ఎకరం రెండెకరాలు బతుకుతెరువు కోసం వ్యవసాయం కోసం సాగు చేసుకుంటే దుర్మార్గంగా దాడులకు పాల్పడుతోందని కేసులు పెడతామని బెదిరిస్తుందని ఇకనైనా ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపకపోతే జిల్లా ఫారెస్ట్ కార్యాలయాన్ని గిరిజనులోని ఏకం చేసి ముట్టడిస్తామని హెచ్చరించారు. బెదిరింపులకు గురిచేసిన ఫారెస్ట్ అధికారి జయశ్రీని సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు, ముదాం అరుణ్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# భీమ్రెడ్డి నగర్ లో జోరుగా ఎస్ఐఆర్ ప్రక్రియ

**- హెల్ప్‌డెస్క్‌నుపరిశీలించిన కాంగ్రెస్ నాయకులు..**

**-ప్రతి ఓటరు తప్పనిసరిగా దరఖాస్తులు పూర్తి చేయాలని పిలుపు**

**బోడుప్పల్ :**



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని భీమ్రెడ్డి నగర్ కాలనీలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి భీమ్రెడ్డి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌ను సందర్శించి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులతో మాట్లాడిన నాయకులు, ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓటర్లకు దరఖాస్తు పత్రాలను పంపిణీ చేసి, వాటిని పూర్తిగా నింపి నిర్ణీత గడువులోపు సమర్పించాలని సూచించారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు సక్రమంగా నమోదు కావడం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని, దరఖాస్తుల నింపడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహాయం అందించాలని బూత్ స్థాయి అధికారులకు సూచించారు. ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి అర్హ ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు రాకేష్,అనిత,సుశీల, బాబు,నరేందర్,బూత్ స్థాయి ప్రతినిధులు, డివిజన్ నాయకులు, మహిళలు,స్థానికులు పాల్గొన్నారు.

# బీరప్పగడ్డ కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీత

**ఉప్పల్ :**



బీరప్పగడ్డ డివిజన్లోని బీరప్పగడ్డ లైబ్రరీ వెనుక ఉన్న కమ్యూనిటీ హాల్కు తొలి అంతస్తు నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. సుమారు రూ.15 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ బన్నాల గీత, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ, కమ్యూనిటీ హాల్ను ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలతో నిర్మించాలని అధికారులకు సూచించారు. హాల్లో సహజసిద్ధమైన గాలి, వెలుతురు సమృద్ధిగా ఉండేలా ఎక్కువ కిటికీలు ఏర్పాటు చేయాలని, ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రంగా ఉపయోగపడే ఈ భవనంలో ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రధాన ద్వారాన్ని విశాలంగా నిర్మించాలని కోరారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, నాసిరకం సామగ్రిని ఉపయోగించకుండా నిర్ణీత గడువులో పనులు పూర్తి చేసి కమ్యూనిటీ హాల్ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్కు సూచించారు. ప్రజలకు ఉపయోగపడే శాశ్వత ఆస్తిగా ఈ భవనం నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పండ్ల కిషన్ గౌడ్, వంజరి నర్సింగ్రావు, తిరుపతి యాదవ్, కోల వరుణ్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, వెంకట్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో చింతలపూడి యుగంధర్ మృతి....

**కాకర్ల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా**

**పనిచేస్తున్న చింతలపూడి యుగంధర్**

**సుజాతనగర్**

కాకర్ల ప్రభుత్వ పాఠశాలలో విధులు ముగించుకుని బైక్‌పై ఇంటికి వస్తుండగా దేగల్మడుగు ఆంజనేయ స్వామి గుడి వద్ద సడన్‌గా మంగళవారం సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాల సమయంలో గుండెనొప్పి వచ్చి కిందపడిపోయారు. వెనుక ఆటోలో వస్తున్న తోటి ఉపాధ్యాయురాలు కళ్యాణి, బంధువు కృష్ణలు గమనించి జూ= చేసి, 108 అంబులెన్స్‌లో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. పరిశీలించిన వైద్యులు ఆయన అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై మృతుని సోదరుడు చింతలపూడి రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుజాతనగర్ ఎస్సై ఎం రమాదేవి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మల్లాపూర్ లో రోడ్లు,డ్రైనేజీ పనుల పరిశీలన

**-నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని**

**అధికారులకు సూచించిన నెమలి అనిల్ కుమార్**

**మల్లాపూర్/ :**



మల్లాపూర్ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. భవానీనగర్ కాలనీ రోడ్ నం.15, ఎస్వీ నగర్ ఫేజ్-3లోని చింతచెట్టు గల్లీలో జరుగుతున్న రోడ్డు, డ్రైనేజీ పనులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనుల నాణ్యతను పరిశీలించి, ఎలాంటి రాజీ లేకుండా నాణ్యతా ప్రమాణాలతో పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. ప్రజలకు శాశ్వత ప్రయోజనం కలిగేలా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని నెమలి అనిల్ కుమార్ తెలిపారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ నగర్ ఫేజ్-2 అధ్యక్షులు సీతాల వీరస్వామి, ఎస్వీ నగర్ ఫేజ్-3 అధ్యక్షులు సానాల రవి, భవానీనగర్ కాలనీ కార్యదర్శి సిద్ధేశ్వర్, బుచ్చమ్మ, ఆండాలు, మల్లేష్ తదితరులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సాధారణ ఫీజులతో అత్యుత్తమ విద్యాబోధన అందిస్తున్న శ్రీ శాంతినికేతన్ (ఎస్ఎన్) హై స్కూల్

**16 సంవత్సరాల విజయవంతమైన ప్రస్థానం -- విద్యకే ప్రాధాన్యం... ఉత్తమ బోధనే లక్ష్యం**

**జగిత్యాల. :**

నేటి పోటీ ప్రపంచంలో నాణ్యమైన విద్యే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది. అలాంటి నాణ్యమైన విద్యను సాధారణ కుటుంబాలకు కూడా అందుబాటులోకి తీసుకువస్తూ, విద్యార్థుల ప్రతిభను వెలికితీసి ఉన్నత శిఖరాలకు చేర్చే లక్ష్యంతో ముందుకు సాగుతున్న విద్యాసంస్థ శ్రీ శాంతినికేతన్ (ఎస్ఎన్) హై స్కూల్. విద్యా రంగంలో విశేష సేవలందిస్తూ నేడు విజయవంతంగా 16 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ పాఠశాల వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన విద్యాలయంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. "విద్యకే ప్రాధాన్యం -- ఉత్తమ విద్యాబోధనే మా లక్ష్యం" అనే నినాదంతో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ, నాణ్యమైన విద్యను ప్రతి విద్యార్థికి అందించాలనే సంకల్పంతో నిరంతరం కృషి చేస్తోంది. విద్యార్థి కేవలం పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం మాత్రమే కాకుండా, మంచి వ్యక్తిత్వం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, నైతిక విలువలు కలిగిన పౌరుడిగా ఎదగాలనే లక్ష్యంతో బోధన సాగుతోంది.














### ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ

ఎస్ఎన్ హై స్కూల్లో ప్రతి విద్యార్థి నేర్చుకునే సామర్థ్యాన్ని గుర్తించి, వారి ప్రతిభకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ అందిస్తారు. వెనుకబడిన విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహిస్తూ, ప్రతి ఒక్కరూ విజయాన్ని అందుకునేలా ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేస్తుంటారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ, సులభమైన బోధనా విధానాలతో పాఠాలను ఆసక్తికరంగా బోధిస్తోంది.

### ఫీజులో భారీ రాయితీలు

మధ్యతరగతి మరియు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రతి విద్యార్థికి 20 శాతం ఫీజు రాయితీ కల్పిస్తున్నారు. అంతేకాకుండా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాల విద్యార్థులకు 50 శాతం వరకు ఫీజు రాయితీ అందించడం ఈ పాఠశాల సామాజిక బాధ్యతకు నిదర్శనం. విద్య డబ్బున్న వారికి మాత్రమే కాకుండా ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

### వంద శాతం ఉత్తీర్ణతతో ప్రత్యేక గుర్తింపు

విద్యా ప్రమాణాల విషయంలో కూడా శ్రీ శాంతినికేతన్ హై స్కూల్ అగ్రస్థానంలో నిలుస్తోంది. గత 14 సంవత్సరాలుగా పదో తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం ఈ పాఠశాల బోధనా ప్రమాణాలకు నిదర్శనం. ప్రతి విద్యార్థి విజయమే తమ విజయంగా భావించే ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యాచరణతో విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తారు. రోజువారీ పరీక్షలు, వారాంతపు పరీక్షలు, మోడల్ పరీక్షలు,



వ్యక్తిగత మార్గదర్శకత్వం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు.

### ఆధునిక విద్యతో పాటు విలువల బోధన

పుస్తక జ్ఞానంతో పాటు జీవిత విలువలను కూడా విద్యార్థులకు బోధించడం ఈ పాఠశాల ప్రత్యేకత. సమయపాలన, క్రమశిక్షణ, పరిశుభ్రత, పెద్దల పట్ల గౌరవం, దేశభక్తి, సామాజిక బాధ్యత వంటి విలువలను చిన్నప్పటి నుంచే అలవాటు చేస్తున్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుని పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

### సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యం

చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్ ప్రదర్శనలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, యోగా, కళా కార్యక్రమాలు వంటి అనేక అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, అన్ని రంగాల్లో రాణించేలా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు.

### తల్లిదండ్రుల విశ్వాసాన్ని చూరగొన్న పాఠశాల

సాధారణ ఫీజులు, నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ వంటి అంశాలతో ఎస్ఎన్ హై స్కూల్ తల్లిదండ్రుల విశ్వాసాన్ని సంపాదించింది. ప్రతి సంవత్సరం ఈ పాఠశాలలో ప్రవేశాల కోసం అధిక సంఖ్యలో విద్యార్థులు ఆసక్తి చూపడం సంస్థపై ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తోంది.

### విద్యార్థుల భవిష్యత్తే మా లక్ష్యం

ఈ సందర్భంగా హెడ్మాస్టర్ గొల్లపెల్లి రాజు గౌడ్ మాట్లాడుతూ, "ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకునేలా నాణ్యమైన విద్యను అందించడం మా బాధ్యత. విద్యార్థుల విజయం కోసం ఉపాధ్యాయులందరూ అంకితభావంతో పనిచేస్తున్నారు. పాఠశాల మరింత ఉన్నత స్థాయికి చేరుకునేలా నిరంతరం కృషి చేస్తాము" అని తెలిపారు. అదేవిధంగా కరస్పాండెంట్ గొల్లపెల్లి సంధ్యారాణి మాట్లాడుతూ, "విద్య అనేది ప్రతి చిన్నారికి హక్కు. ఆర్థిక పరిస్థితులు ఎవరి చదువుకూ అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో ఫీజులో ప్రత్యేక రాయితీలు కల్పిస్తున్నాం. నాణ్యమైన విద్యను అందుబాటు ఫీజులతో అందించడం ద్వారా సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిదిద్దడమే మా ధ్యేయం" అని పేర్కొన్నారు. 16 సంవత్సరాల విజయవంతమైన ప్రస్థానంతో విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తూ, విద్యా ప్రమాణాలు, విలువలు, క్రమశిక్షణ, అందుబాటు ఫీజులతో ముందుకు సాగుతున్న శ్రీ శాంతినికేతన్ (ఎస్ఎన్) హై స్కూల్ రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు ఆకాంక్షిస్తున్నారు.

# బాల వికాస ఆధ్వర్యంలో ఆదర్శ గ్రామాభివృద్ధి కమిటీలకు శిక్షణ కార్యక్రమం

**కీసర :**

బాల వికాస సోషల్ రెస్పాన్సిబిలిటీ బిల్డింగ్ (CSRB) శిక్షణా కేంద్రం, కీసర మండలం, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో మంగళవారం ఆదర్శ గ్రామాభివృద్ధి కమిటీలకు ఒకరోజు సామర్థ్యవృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని 5 గ్రామాలు, తుర్కపల్లి మండలంలోని 5 గ్రామాలు, సిద్ధిపేట జిల్లా జగదేవ్పూర్, మర్కూక్, కుకునూర్పల్లి మండలాల పరిధిలోని 25 గ్రామాల నుంచి మొత్తం 35 గ్రామాలకు చెందిన సుమారు 150 మంది గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. శిక్షణలో ఆదర్శ గ్రామ నిర్మాణం, వనరుల ఆధారిత సామాజిక అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యం, నాయకత్వ వికాసం, గ్రామ స్థాయి కమిటీల పాత్ర, గ్రామాభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల వికాస సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ సింగారెడ్డి శౌరి రెడ్డి మాట్లాడుతూ, గత నాలుగు దశాబ్దాలుగా బాల వికాస సంస్థ ప్రజల భాగస్వామ్యంతో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. పథకాల నిర్వహణకు ముందు ప్రజల్లో చైతన్యం, నాయకత్వం, బాధ్యత పెంపొందించడం ద్వారానే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజల్లో అవగాహన పెరిగితే ఆలోచన మారుతుందని, మంచి ఆలోచనలు మంచి ఆచరణలకు



దారితీసి గ్రామాభివృద్ధికి బలమైన పునాది వేస్తాయని అన్నారు. మహిళా సాధికారత, సురక్షిత మంచినీటి పథకాలు, సేంద్రీయ వ్యవసాయం, ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను సంస్థ ప్రజల భాగస్వామ్యంతో అమలు చేస్తోందని వివరించారు. తెలంగాణలోని ఆరు జిల్లాల తొమ్మిది మండలాల్లో ఎంపిక చేసిన 50 గ్రామాలను గంగాదేవిపల్లి నమూనాలో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు బాల వికాస ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ప్రజల చేత, ప్రజల కోసం, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలను ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఆదర్శ గ్రామ పథకం మేనేజర్ మంజుల మాట్లాడుతూ...ఆదర్శ గ్రామం అంటే కేవలం రోడ్లు, భవనాలు నిర్మించడం కాదని, గ్రామ ప్రజలందరూ క్రమశిక్షణతో, ఐకమత్యంతో, బాధ్యతతో కలిసి పనిచేసే గ్రామమే నిజమైన ఆదర్శ గ్రామమని అన్నారు. గ్రామంలోని వనరులను గుర్తించి సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా స్థానిక సమస్యలను ప్రజలే పరిష్కరించగలరని చెప్పారు. అవసరాలకు అనుగుణంగా కమిటీలను ఏర్పాటు చేసి బాధ్యతలను పంచుకోవడం, క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించడం ద్వారా గంగాదేవిపల్లి వంటి ఆదర్శ గ్రామాలను నిర్మించవచ్చని సూచించారు. ప్రతి గ్రామానికి ఒక డెవలప్మెంట్ ఏజెంట్ నియమించామని, ఆయన గ్రామ ప్రజలు, గ్రామ కమిటీలు, బాల వికాస సంస్థ మధ్య వారధిగా పనిచేస్తారని తెలిపారు. సీనియర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వసంత మాట్లాడుతూ... మూడు సంవత్సరాల కాలంలో 50 గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సంస్థ కార్యాచరణ చేపట్టిందన్నారు. గ్రామ ప్రజలందరూ భేదాభిప్రాయాలకు అతీతంగా ఒకే లక్ష్యంతో పనిచేయాలని, గ్రామ స్థాయి అభివృద్ధికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధి కమిటీలు ప్రతి నెలా సమావేశాలు నిర్వహించి, నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేయాలని, సంస్థ నిర్వహించే శిక్షణలు, సమావేశాలకు సభ్యులందరూ తప్పనిసరిగా హాజరై తమ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, బాల వికాస సీనియర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వసంత, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు రాజ్కుమార్, రమేష్, డెవలప్మెంట్ ఏజెంట్లు పాడ్య శంకర్, టి. రమేశ్, డి. రమేశ్, వి. రమేశ్, ఎం. వెంకటేష్, కృష్ణ తదితరులు

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony, Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi.
RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co